
# కథావేదిక

ప్రతినెలా వైవిధ్యంగల కథలను అందిస్తూ కథాప్రియులకు వెతుక్కునే పనిలేకుండా కథలన్నీ ఒకేచోట చేర్చి, కత్తిరించి పొందుపరచుకుంటే చక్కని కథల సంకలనంలా మారి, మంచి కథను మళ్లీ మళ్లీ చదువుకునే చక్కని అవకాశాన్ని పాఠకులకు కలిగించే వినూత్న ప్రక్రియ... ఈ కథావేదిక.

## ఆరోజు..... ఆదివారం

- సంపత్‌రాజ్




మా 'మహర్షి' అంటే నాకేదో తెలియని 'ఇది'.

'కొంతమందిని చూస్తే పెట్టబుద్ధవుతుందీ, మరికొందర్ని మొట్టబుద్ధవుతుందీ' అన్న మాట ఎంతవరకూ నిజమోకానీ, కొంతమందికి, కొంతమంది మీద ఏదో తెలీని ప్రత్యకమైన అభిమానం ఉంటుంది.



## కునుకు

ఎలా పట్టుబడ్డావు? అడిగాడు ఓ దొంగ మరో దొంగను.

''గడియారాల షాపులో దొంగతనం చేస్తూ, గడియారం పని చేస్తుందో లేదోనని చెకప్ చేశాను.'' చెప్పాడు మొదటి దొంగ.

''మరి నువ్వెలా పట్టుబడ్డావు?'' అడిగాడు.

''ఇంటో అన్నీ దోచుకుని వస్తుంటే ముక్కుపుల్ల క్రింద పడింది. తెల్లవారిన తర్వాత తీసుకోవచ్చుని అక్కడే ఓ కునుకుతీశాను. అంతే!'' చెప్పాడు మరోదొంగ.

## ఫెయిల్

''మన పెళ్ళికి మీ వాళ్ళు ఖచ్చితంగా ఒప్పుకుంటారని ఎలా చెప్పగలవు రాధా!'' అడిగాడు మాధవ్.

''ఇంతకు ముందు రెండుసార్లూ ఉద్యోగం లేనివాళ్లను ప్రేమించి ఫెయిల్ అయ్యాను. ఈసారి అలా కాదుగదా?'' అంటూ నోరుజారింది.

- సాయిచంద్ర (ఇటుకులపాడు)

## ద్రోహం

''ఇంత నమ్మక ద్రోహం చేస్తావా?'' కోపంగా అడిగింది ప్రియురాలు.

''ఏం చేశాను'' హడలిపోతూ అడిగాడు ప్రియుడు.

''ఇంకేం చెయ్యాలి, నన్ను జీవితాంతం మనసారా ప్రేమిస్తానని మాట ఇచ్చి ఇప్పుడు మనం పెళ్ళి చేసుకుందాం అని అంటావా!''

- పి.నాగభూషణం (అమలాపురం)

వారేం చేసినా మనకి మంచిగానూ, గొప్పదిగానే కనిపిస్తుంది. అయితే, ఒకవేళ మనంగాని అన్నింటినీ 'పాజిటివ్' గానే తీసుకొంటున్నామేమో అనుకుంటే ఒకవేళ ఏదైనా 'నెగెటివ్' గా అనిపించినా సర్దుకుపోవడం జరిగిపోతూ ఉంటుంది. దానికి ప్రత్యేకమైన కారణాలంటూ ఏవీ ఉండవు.

అంటే మా 'సూరిబాబు' ఒప్పుకోడుగానీ నాకూ మా మహర్షి మీదలాంటి అభిమానమే ఉంది. పది మాటలు మాట్లాడితే ఐదు జోకులుండే సెన్సాఫ్ హ్యూమరూ, మాటకి దొరకని స్పాంటేనియటీ, ఇవేమీ పెద్ద కారణాలు కావు. అదంతే,


తనకీ నామీద ఇలాంటిదే 'ఏదో' ఉంటుందని నాకో గొప్ప 'అది'.

'తనవల్ల నీకెలాంటి ద్రోహం జరిగినా కూడా జీవితాంతం క్షమిస్తూనే ఉంటావా, తను నీ ఎడల ఏదైనా తప్పు చేస్తే కూడా మన్నిస్తూ ఉంటావా' అని రెట్టిస్తాడు మా సూరిబాబు.

'అవును' అని స్థిరంగా సమాధానం చెప్పాల్సి వస్తుంది నేను. అయితే ఈ విషయం 'వైస్‌వెర్సా' అని నా అభిప్రాయం.

''ఏమో ఏదో తెలీని 'అనుబంధం' కదామీది'' అని ఉడికిస్తూ ఉంటాడు సూరిబాబు. మరేమో ఏదో తెలీని 'బంధం' ఉంటే ఉండనూ వచ్చూ, లేకుంటే లేకపోయుండవచ్చు. కాని, ఈ 'భావన' అనేదే గొప్ప 'అనుబంధం' అంటాను నేను.

కొరియా వెళ్ళేందుకు పాస్‌పోర్ట్ పనిమీద మద్రాసెళ్ళి మూడ్రోజులకొచ్చి ''నిన్న వీ.జీ.పీ.లో తిరుగుతుంటే నువ్వే గుర్తుకొచ్చావ్. బాబూ, ఏంటింత ప్రభావం చూపిస్తున్నావు, నా జీవితం మీద'' అన్నాడు. సరదా కన్నాడో నిజంగానే అన్నాడో తెలీదుకాని సంపూర్ణంగా స్వీకరించడం నా స్వతఃస్వభావం.




''అతనేం చేసినా నీకు గొప్పగానే ఉంటుందిలే గురూ!'' అని సూరిబాబు దెప్పినా, లేకున్నా, నాకు నిజంగా అలాగే ఉంటుంది.

''మనిషన్నాక రకరకాల బుద్ధులుంటై. మనం 'హంస'లా ఎదటివారిలోని మంచినే స్వీకరించాలి'' అని నేనూ సూరిబాబుని ఆటపట్టిస్తుంటాను. ఆమాటకొస్తే సూరిబాబు కూడా నాకు మంచి మిత్రుడే. వీరిద్దరినీ చెరొవేపుగా తూకం తూచినా తేడా కనిపించదు. అయితే దృష్టి ప్రభావరీత్యా మన 'కాటా' మనవైపుకే వంగుతున్నట్లుగా కనిపించడానికి కూడా అవకాశం ఉందిమరి.

మొన్నామధ్యన విజయవాడ వెళ్ళాం నేనూ, మహర్షీ. బిజినెస్ పనులూ, సరదాలూ పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణమయ్యాం.

'ఆరోజు ఆదివారం' సరిగ్గా ఒకటిన్నర గంటలకు బయల్దేరింది కృష్ణా ఎక్స్‌ప్రెస్. రైలంతా గోల గోల. ఎవరి గొడవలో వారున్నారు.

మేము కుడిచేయివైపు సీట్లులో కూర్చున్నాం. మా ఎదురుగ్గా ఇద్దరు కాలేజీ కుర్రాళ్ళూ, ఎడంవైపు రెండు సీట్లలో కలసి కూర్చున్నారో ఫామిలీ, ముగ్గురు పిల్లలూ, తల్లిదండ్రులూ, పిల్లలు 'ఏమడిగితే అది కొనివ్వు' అంటూ జేబునిండా చిల్లర తీసి ఆమెకిచ్చాడాయన. ఆ ఎదురు ఎడంవేపు సీట్లో కూర్చొని ఉందో భారీ ఖద్దరు విగ్రహం ప్రపంచంలోని ప్రతీ విషయం మీదా అనర్గళంగా ఉపన్యాసం దంచేస్తూ. దానికెదురు సీట్లలో ఉన్న ముగ్గురు జంటిల్‌మన్ 'ఏం బాసూ చదూవుకుందామా, చదువుకొందామా' అని అడుగుతున్నారు ఒకర్నొకరు.

ఇంత రష్‌లో ఏం చదువుకొంటారూ, ఎలా చదువుతారబ్బా అనుకుంటుండగానే లేచి సూట్‌కేస్ తీసాడో జంటిల్‌మాన్. సూట్‌కేస్ లోనుండి క్రొత్త 'పేక' దస్తాలు తీసాడు. చదువంటే 'పేక' ఆటా, ఒరి వీళ్ళ చదువు చట్టుబండలు కానూ అనుకొంటూ మా మహర్షి నడిగాను ''ఓ మంచి జోక్ చెపితే నవ్విపెడతాం కదా బాబూ.''

మొదలెట్టాడు మహర్షిబాబు.

'మా ఊరికి నాలుగు మైళ్ళదూరంలో ఉంటుంది బస్సుస్టాపు. అక్కడ్నుంచందరూ నడచే వెళ్ళాలి. సరే నడిచెళ్ళటం కాదుకాని, మధ్యలో ఓ గుబురు 'చింత'తోపుంది. దాన్లో దెయ్యాలుంటాయని అంటారు. ఆఖరు బస్సుకు వచ్చేవారు అక్కడ కాసింత 'భయం' పడ్డం కూడా జరుగుతుంటుంది.

అయితే ఓమారు నాలాంటి 'ధైర్యవంతుడొకడు' చీకటి పడ్డాక అటువెళ్ళాల్సి వచ్చింది. 'అవసరం' భయం కంటే బలమైంది

కాబట్టి వెళ్ళక తప్పిందీ కాదు. తీరా దగ్గిరదాకా వెళ్ళాక చెమట్లు పట్టుకొచ్చాయి. ఓసారి చుట్టూ చూసాడు. 'ధైర్యంగా' కళ్ళు మూసుకొని 'ఆంజనేయ' దండకం చదువుకొంటూ వెళ్ళసాగాడు.

సగం దూరం నడిచేసరికి ఎదురుగా ఏదో అలికిడైంది. కళ్ళు తెరచి చూసేసరికల్లా ఎదురుగా 'పెద్ద దెయ్యం', అంతే, వంట్లోని శక్తినంతా చేతుల్లోకి తెచ్చుకొని దభీ దభీమని 'విరగబాదేసి' పరిగెత్తుకొంటూ ఇంటికొచ్చి 'పడిపోయాడు'.

లేపి 'ఏమైందిరా?' అంటే ''దెయ్యాన్ని కొట్టేసొచ్చాను'' అని మళ్ళీ 'పడిపోయాడు.'

తెల్లారేసరికి జ్వరంతో వణికిపోసాగాడు. సరేకదాని భూత వైద్యుడి దగ్గరకు తీసుకెళ్ళాం. తీరా ఆ భూతవైద్యుడుగారు మరెవరికో దెయ్యాన్ని వదలించే కార్యక్రమంలో బిజీగా ఉన్నాట్ట. ఓ అరగంటకి బయటకొచ్చి తాపీగా చెప్పాడు. ''రాత్రి 'ఆ పెద్దమనిషి' పనుండి చింతతోపులో కెళ్ళాట్ట. కళ్ళు మూసుకొని నడుస్తుంటే మధ్యలో దెయ్యమొచ్చి 'చితక్కొట్టి' పోయిందట'' అని ముగించేడు మహర్షి.

విషయం అర్థమై అందరం పెద్దగా నవ్వాం.

అలా మనసారా నవ్వుకుంటుండగా వచ్చాడో యువకుడు. పాతికేళ్ళుండవచ్చు.

కాస్తంత 'బీదవాడి' గెటప్‌లో ఉన్నాడు. అందర్నీ తలా ఓ రూపాయిమ్మని మర్యాదగా అడుక్కొంటున్నాడు, అదీ ఇంగ్లీషులో.

'డిగ్నిటీ బెగ్గర'న్నమాట అన్నాను నేను మహర్షితో. పైగా వాడి ఇంగ్లీషు కూడా నా ఇంగ్లీషుకంటే బెటరే. మరి నేను ఇంగ్లీషులో ఏబీసీ.

అప్పటిదాకా సరదాగా ఉన్నవాడల్లా సడెన్‌గా సీరియస్ అయిపోయాడు మహర్షి. ఒక్క ఉదటన్న లేచి వాడి చొక్కా పట్టుకొన్నాడు. ''రాస్కెల్ ఎవడ్రా నీకు కాగితం ఇచ్చిందీ, ఈ జిల్లా కలెక్టర్‌ని నేను, నా సంతకం ఎవడు పెట్టాడ్రా?'' అంటూ రెండు చెంపలూ వాయించేసాడు.

చేత్తో ఏదో పేపర్ పట్టుకొని ఉన్నాడువాడు, తానో అనాథనీ ఉన్న కాస్త ఆధారమూ ఈమధ్యనే పోవటంతో ఇలా అడుక్కొంటున్నాననీ, జిల్లా కలెక్టరు ఆ విషయాన్ని ధృవీకరించారనీ, చూడమని చేతిలోని పేపరిస్తున్నాడందరికీ.

'కలెక్టర్‌గారు సర్టిఫికెట్ ఇచ్చారా' అనడిగాడు ఖద్దరు మనిషి, ప్రతీదాన్నీ రెట్టించి అడుగుతూ, 'అలాగా' అంటున్నాడాయన.

'అలాగా' అంటూ తిరిగిచ్చేసాడు దాంతోపాటు ఓ రూపాయి. 'చిల్లరలేదు' అన్నాడు, చిల్లర తెచ్చుకొన్న మగమనిషి. పైగా ''ఇదో రకం మోసం అండీ, ఏదోక కాగితం చూపిస్తారు 'లిటరల్‌గా' ముష్టివాళ్ళన్నట్టు.'' అన్నాడు.

దాంతో మరింత దీనంగా అడుక్కోసాగాడు 'వాడు'. కలక్టరాఫీసు చుట్టూ తిరిగితే ప్రొద్దున్నుండీ మధ్యాహ్నం దాకా నిల్చోపెట్టి అప్పుడిచ్చారనీ చక్కగా చెప్పాడు వాడు.

నాదగ్గరకు రాగానే నేనా లెటర్ తీసుకొని చూసాను. 'గవర్నమెంటాఫ్ ఆంధ్రప్రదేశ్' అని 'సీలు'న్న 'అధికారపత్రం' అది.

అతను చెప్పిందాన్ని 'సర్టిఫై' చేసి క్రింద సంతకం చేసి ఉంది. దానిక్రింద జిల్లా కలెక్టరు, కృష్ణాజిల్లా అని, రబ్బరు స్టాంప్ వేసి ఉంది.

నేనూ ఓ రూపాయిచ్చాను.

''చూడుగురూ 'బెగ్గింగ్'కి 'రిజర్వేషన్' సర్టిఫికేటూ'' అని మహర్షికిచ్చాను.

అప్పటిదాకా సరదాగా ఉన్నవాడల్లా సడెన్‌గా సీరియస్ అయిపోయాడు మహర్షి. ఒక్క ఉదటన్న లేచి వాడి చొక్కా పట్టుకొన్నాడు. ''రాస్కెల్ ఎవడ్రా నీకు కాగితం ఇచ్చిందీ, ఈ జిల్లా కలెక్టర్‌ని నేను, నా సంతకం ఎవడు పెట్టాడ్రా?'' అంటూ రెండు చెంపలూ వాయించేసాడు.

చటుక్కున కాళ్ళమీద పడ్డాడు వాడు. తప్పయిపోయిందనీ, ఏదో ముష్టికోసం 'మోసం' చేసాననీ కన్నీళ్ళెట్టుకొన్నాడు.

అంతలో స్టేషన్ వచ్చింది.

''లే... లేచి వెనక్కి తిరక్కుండా పారిపో'' అని అనడమూ వాడు పారిపోవడమూ జరిగిపోయినై.

''అదేంటి గురూ, అంత మోసగాడ్ని అలా వదిలేసావు కలెక్టర్ సంతకాన్నే ఫోర్జరీ చేసినవాడ్ని, పోలీసులకి పట్టివ్వాల్సింది.'' అన్నానేను.

''పోనీలే గురూ, వీడు చిన్న మోసమే చేస్తున్నాడు. దోపిడీలూ, హత్యలూ, లూటీలూ చేయటం లేదుకదా. వీడ్ని ఆ జైల్లో పెద్ద పెద్ద ముదుర్ల మధ్య పెడితే 'గజదొంగ'గా మారతాడు. పైగా వీడికి పేపరు 'ఎవరో' ఇచ్చుంటారు. వీడు అందరి దగ్గరా దోచుకొంటున్నది తలా ఓ రూపాయే కదా, వీడికింత లాభమైనా ఇచ్చేవాళ్ళకేమంత నష్టమూ కాదు'' అన్నాడు.

కొన్ని విషయాలని అంత సునిశితంగా పరిశీలించేవారూ, ఆలోచించేవారూ చాలా తక్కువమందుంటారు.

''అది సరేగురూ– ఆ కాగితం భోగస్సని ఎలా కనిపెట్టావూ నీవేమీ నిజంగా 'కలెక్టర్'వి కాదుకదా.'' అనడిగానేను.

''గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని ప్రింటు చేయటమూ జిల్లా కలెక్టరు అని స్టాంపేయటమూ పెద్ద కష్టం కాదుకదా.'' అన్నాడు.

''దేన్నిబట్టి తెల్సిందాని'' అని అడిగాను.

''ఆ 'కలెక్టరు' పచ్చ సిరాతో సంతకం చేసి క్రింద 'డేట్' వేసాడు కాబట్టీ. వేసిన డేటు వెయ్యన్నా తొమ్మిది వందల తొంబై ఎనిమిదీ జూలై పన్నెండో తారీకు కాబట్టీ, 'ఆరోజు ఆదివారం' కాబట్టీ.'' అన్నాడు మహర్షి.

★

## తొలి నటి!

ఇంగ్లీషు నటి డరోతి కింగ్‌డమ్ మన దేశంలో తొలిసారిగా నటించిన విదేశీ వనిత. సుచలేసింగ్ నిర్మించిన 'శకుంతల'లో ఆమె హీరోయిన్! 1920లో నిర్మించబడిన చిత్రం అది!

## పాట!

ప్రపంచం మొత్తంమీద ఎక్కువగా పాడే పాట ఏదో తెలుసుకోవాలని అందరికీ కుతూహలంగా వుంటుంది. అవునా? ఆ పాట 'హాపీ బర్త్‌డే టుయు'. ఈ పాట రోదసిలో కూడా ప్రతిధ్వనించింది. 1969వ సంవత్సరం మార్చి 8న అపోలో 9మంది వ్యోమగాములు సదరు పాటను పాడేరు!

## 2000!

2000 సంవత్సరం నాటికి ప్రపంచంలోని 5 అతి పెద్ద దేశాల ప్రజానీకం ఈ క్రిందివిధంగా వుంటారు. మెక్సికో నగరం 24.4 మిలియన్ల ప్రజలు, సావోపాలో(బ్రెజిల్) 23.6, టోకియో(జపాన్) 21.3, న్యూయార్క్(అమెరికా) 16.1, కలకత్తా(ఇండియా) 15.1 మిలియన్ల ప్రజానీకం!

## ప్రముఖుల తండ్రులు!

మహా రచయిత షేక్స్‌పియర్ తండ్రి ఒక ఉలు వ్యాపారస్తుడు. అబ్రహాం లింకన్ జనకుడు ఓ పేద వ్యవసాయదారుడు. వర్జిల్ తండ్రి మట్టితో కుండలను తయారుచేసేవాడు. డెమొస్తనీస్ తండ్రి కమ్మరి. డేనియల్ వెబ్‌స్టర్ ఒక పేద వ్యవసాయదారుని కుమారుడు. క్రిస్టోఫర్ కొలంబస్ నేత పనివాని కొడుకు. గ్రీకు కవి సోఫోక్లిస్ ఒక కమ్మరి తనయుడు!

- కొడిమెల

